# న్యూ జీలాండ్ ప్రధాన మంత్రి భారత్ స్టేట్ విజిట్ (అక్టోబర్ 24-27, 2016)

అక్టోబర్ 20, 2016

న్యూ జీలాండ్ ప్రధాన మంత్రి Rt Hon జాన్ కీ వచ్చే వారం 24-27 అక్టోబర్, 2016 లలో భారత్ కు స్టేట్ విజిట్ పై రానున్నారు. ఆయనతో పాటు వస్తున్న ఓ ఉన్నత స్థాయి వాణిజ్య మరియు విద్యా రంగ డెలిగేషన్ కు అయన నాయకత్వం వహిస్తారు. ఈ పర్యటనలో PM జాన్ కీ తో పాటు వారి సతీమణి శ్రీమతి బ్రోనఘ్ కీ వస్తున్నారు.

PM కీ అక్టోబర్ 24 సాయంత్రం ముంబాయి లో దిగుతారు. ముంబాయి లో బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి మరియు చాంబర్స్ ఆఫ్ కామర్స్ వారు కలిసి నిర్వహిస్తున్న ఓ కార్యక్రమములో అయన కీ నోట్ ప్రసంగాన్ని చేస్తారు. జాన్ కీ ఇంకా మహారాష్ట్ర గవర్నర్ తో మరియు ముఖ్య మంత్రి తో కూడా సమావేశమవుతారు. న్యూ జీలాండ్-భారత్ వాణిజ్య భాగస్వామ్యాలలో అవిష్కరణలను చూపటానికి ఏర్పాటు చేసే ఒక ఇన్నోవేషన్ షోకేస్ కార్యక్రమములో కూడా అయన పాల్గొంటారు.

ఢిల్లీ లో, PM కీ ప్రధాన మంత్రి నరేంద్ర మోది తో వన్-టు-వన్ సమావేశము జరుపుతారు దాని తరువాత వృద్ధి చెందుతున్న ద్వైపాక్షిక బంధాలను చర్చించటానికి అధికారిక డెలిగేషన్ స్థాయి సమావేశము జరుగుతుంది. PM కీ రాష్ట్రపతిజీ ని కూడా మర్యాదపూర్వకంగా వెళ్లి కలుస్తారు. PM కీ ఓ వాణిజ్య శిఖరాగ్ర సమావేశములో పాల్గొంటారు.

పర్యటన ముగింపులో, PM కీ ఢిల్లీ నుండి 27 అక్టోబర్ న బయలుదేరి కోచి లో ఆగి అక్కడ నూతన కొచ్చిన్ ఇంటర్నేషనల్ టెర్మినల్ ను కొద్ది సేపు సందర్శించి ఆ కట్టడంలో పాలు పంచుకొన్న న్యూ జీలాండ్ కంపెనీ, గ్లైదేపత్, పనిని వీక్షిస్తారు.

PM కీ తో పాటు న్యూ జీలండ్ పార్లమెంట్ సభ్యులు, విదేశీ వ్యవహారాలు, రక్షణ మరియు ట్రేడ్ సెలెక్ట్ కమిటీ చైర్, మార్క్ మిత్చేల్, మరియు కన్వల్జిట్ సింగ్ బక్షి, MP కూడా వుంటారు.

PM కీ గతంలో 2011 లో భారత్ ను సందర్శించారు. రాష్ట్రపతిజి ఈ సంవత్సరం మే లో న్యూ జీలాండ్ పర్యటించారు, అది న్యూ జీలండ్ కు భారత రాష్ట్రపతి యొక్క మొట్ట మొదటి పర్యటన.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 20, 2016